

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి

■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ కొలువు దీరిన ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 7 జనవరి 2025 | ■ 11 పేజీలు





వివరాలు 11లో

## కలిసికట్టుగా పని చేసి

# స్థానిక ఎన్నికల్లో విజయ దుంధుబి మోగించాలి

నియోజకవర్గాలపై ఇక నుంచి ప్రత్యేక శ్రద్ధ

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

నాయకులు, కార్యకర్తలకు దిశా - నిర్దేశం ఇక ప్రతీ నెల సమీక్షలు

- ■ అధికారం లేకుంటే బీఆర్ఎస్ తట్టుకోలేక పోతుంది..
- ■ తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్
- ■ ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశం
- ■ పాల్గొన్న రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, అల్ ఇండియా జనరల్ సెక్రెటరీ విశ్వనాథన్, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సహం

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుంధుబి మోగించాలని టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యాహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి,ఎఐసిసి జనరల్ సెక్రెటరీ విశ్వనాథన్, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో పాటు డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గాల ఇంచార్జులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహం పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ తీరును ఎండ గట్టారు. అధికారం లేకుంటే బీఆర్ఎస్ నేతలు ఉండలేక పోతున్నారని, అధికారం కోల్పోయిన అక్కసు తో అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ అధ్యక్ష పదవి కుర్చీ కోసం కేటీఆర్, కవిత, హరీష్ రావు ముగ్గురు పోటీ పడుతున్నారని, అందులో హరీష్ రావు అమయకుడని,వేరే పార్టీ చూసుకోవాల్సిందే నని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ లోనే ఉంటున్న కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు అని, లక్షల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం అని ఆరోపించారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ శకం ముగిసిందన్నారు.



వివరాలు 11లో

## జిల్లా అభివృద్ధి కృషి

- ■ ప్రజల అవసరాల మేరకు సంక్షేమ పథకాల అమలు ■ మంత్రి సీతక్క
- ■ రిమ్స్‌లో మైత్రి కేంద్రం, సూపర్స్పెషాలిటీలో మహిళా క్యాంటీన్ ప్రారంభం
- ■ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో కలిసి అభివృద్ధి పనులకు భూమిపూజ

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఇన్‌చార్జీ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అధికారులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పేద ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ నగేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి అదనంగా నిధులు కేటాయించి పూర్తయ్యేలా చూడాలన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అధోగతిపాలు

■ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం ■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




కేసీఆర్ పాలనలో తెలంగాణ అధోగతి పాలైందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు సమస్యల సుడిగుండంలో చిక్కుకొని విలవిలలాడారాని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశంలో మాట్లాడారు. 10ఏళ్ళు బీఆర్ఎస్ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. వారి హయంలో రుణమాఫీ కాలేదని ఆయన అన్నారు.



నిర్మల్ చరిత్రను భవిష్యత్

## తరాలకు తెలియజేస్తాం

- ■ నిర్మల్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియచెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం..
- ■ కలెక్టర్‌ను అభినందిన మంత్రి సీతక్క
- ■ ధూంధాంగా నిర్మల్ ఉత్సవాలు-4లో

## సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి

- ■ భీమయ్యక్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- ■ గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ..



## ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు

- ■ రైతు భరోసా కింద ఏడాదికి రూ.15వేలు ఇవ్వాల్సిందే
- ■ ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునే ఉంటాం ■ ఎమ్మెల్సీ కవిత






## స్మైల్ ఫౌండేషన్‌లో ఉద్యోగ అవకాశాలు

**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

స్మైల్ ఫౌండేషన్ సంస్థలో 10 వ తరగతి చదివే విద్యార్థులకు క్లాసెస్ చెప్పే వారికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్, బోథ్, ఉట్నూర్ మండలాలు, ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్, జైనూరు, కాగజ్నగర్ మండలాల్లో ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మ్యాథ్స్, ఇంగ్లీష్, సైన్స్ బోధించే సామర్థ్యం ఉన్నవారు ఎంఈడీ, బీఈడీ, డిగ్రీ అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఆర్టీగా చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. రోజుకు రెండు గంటలు క్లాసెస్ చెప్పగలమన్న నమ్మకం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను 9947612411కు రెజ్యూమ్‌ను వాట్సప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రతి మండలం లో ఇద్దరు చొప్పున నియమిస్తామని, వారికి ప్రతి నెలా రూ. 15000 చెల్లిస్తామన్నారు.

## హమాలీ చార్జీలను పెంచాలి



**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

హమాలి చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బైఠాయించి సివిల్ సప్లైయ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ ముట్టడికి యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాట్లాడారు. సివిల్ సప్లైయ్ హమాలీలకు పెరిగిన రేట్ల జీవోను విడుదల చేసి, దానికి అనుగుణంగా కార్మికులకు చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు అందజేశారు.

## కులగణన ఆధారంగా రిజర్వేషన్లు ప్రకటించాలి

**దండేపల్లి, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. ఎంపీడీవో ప్రసాద్ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఇప్పటి వరకు 75 శాతం గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలు తమ రిజర్వేషన్ల ను పొందలేదన్నారు. రిజర్వేషన్లు ప్రకటిస్తే వారికి లబ్ధి చేకూరుతుందన్నారు.



# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం







### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయతీలోని వీరాంజనేయ గ్రామ సంఘం-రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ అంశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, అన్ని రకాల రుచికరమైన ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. లబ్దిదారులకు కేటాయించిన 10 లక్షల రూపాయల ప్రాజెక్టు విలువలో 4 లక్షల రూపాయలు సభ్యురాలి వాటాధనం, 6 లక్షల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందిస్తామని, మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ వాహనం ద్వారా చేపలు పొందేందుకు 7416639967 నంబర్లో సంప్రదించవచ్చని, ఈ వాహనాన్ని వినియోగించుకొని లబ్ధిదారులను ప్రోత్స హించాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఆల్ఫోర్స్ అధినేత..

**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కౌటాలను రెండు గ్రామ పంచాయతీలుగా విడదీయ్యొద్దు



**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

కౌటాలను రెండు గ్రామపంచాయతీలుగా విడదీయ్యొద్దని ఆ గ్రామ పంచాయంతీకి చెందిన ప్రజలు మోరపెట్టుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కౌటాలను రెండు గ్రామ పంచాయతీలుగా విడదీయ్యొద్దని కలెక్టరు వెంకటేష్ దోత్రేకు ప్రజలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని సదాశివపేట, శివలింగాపూర్, నదిమాబాద్ కాలనీల ప్రజలు వారి సమస్యను వివరించారు. కౌటాల గ్రామపంచాయతీలో తమకు ఎలాంటి సమస్య లేదని, లేని సమస్యను సృష్టించేందుకే కొందరు స్థానికులు గ్రామ పంచాయతీని విడదీసి తమకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామపంచాయతీ విడదీసే ప్రపోజల్స్ వెనక్కి తీసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీకి గ్రామ పంచాయతీకి మధ్య దూరము దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఉండాలని చట్టాలు చెబుతున్నాయని కానీ ప్రతి హాబిటేషన్ కు గ్రామాల మధ్య దూరం కనీసం 200 మీటర్లు కూడా లేదని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కౌటాల గ్రామపంచాయతీని రెండు గ్రామ పంచాయతీలుగా విభజన జరుగకుండ చూడాలని అధికారం కోరినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు రాజయ్య, భీమయ్య, రమేష్, సురేష్, సాయి కృష్ణ, పోషన్న ఉన్నారు.

## ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**చింతలమానేపల్లి, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారి విక్రమ్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం చింతలమానేపల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు డ్రైవర్తో పాటు అందులో ప్రయాణించే వారు సైతం సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుప వద్దని,మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు దగ్గరే ఉంచుకోవాలన్నారు. ఈ ప్రమాణాలు ప్రతి ఒక్క వాహనదారుడు. ప్రయాణికులు పాటించేల విద్యార్థులు తమ తల్లిదండ్రులు. గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. జయరాజ్. పోలీస్ కానిస్టేబుల్ రవి, దనిష్, అహ్మద్, ఉపాధ్యాయులు నారాయణ హరీష్. వెంకటేశం, విగ్నేష్. విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో 91.62 శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల్లో భాగంగా మండల స్థాయి అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కెజిబివి లను సంబంధిత అధికారులంతా ఎప్పటికప్పుడు తానికిచేస్తూ నివేదికలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అద నపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపికవ్వాలి

**మంచిర్యాల, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర స్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన, రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో జిల్లా ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయిలో మెరిసి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుంచి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరుగుతున్న ప్రదర్శనలో పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరుతున్న బస్సును జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో 31 మంది విద్యార్థులు, గైడ్ టీచర్లు మొత్తం 50 మంది ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరుగున్న రాష్ట్ర స్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన, రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. గతంలో సైతం జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన అందించారని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులు తమ వినూత్న ఆవిష్కరణలతో జిల్లా పేరును జాతీయ స్థాయిలో చాటాలని అన్నారు. చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, 3రోజులు అక్కడే ఉండవలసి ఉన్నందున మాస్క్ సానిటైజర్ ఇతర అవసరమైన సామగ్రిని తీసుకువెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎస్. మధుబాబు, ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ పాల్గొన్నారు.







## జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

**తిర్యాణి, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
బెంగాల్ రాష్ట్రంలోని రానాఘాట్‌లో ఈ నెల 11 నుండి 15 వరకు జరిగే జాతీయ స్థాయి సైకిల్ పోలో ఛాంపియన్ షిప్ పోటీలకు తిర్యాని ఆశ్రమ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి కర్పెత నాగేశ్వర్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్‌లు తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కర్పెత నాగేశ్వర్ అత్యుత్తమ ప్రదర్శన కనబరచి ఈ జాతీయ పోటీలుకు ఎంపిక అయినట్లు తెలిపారు. కాగా కర్పెత నాగేశ్వర్‌ను డిడి రమాదేవి, డిఎస్ఓ మీనారెడ్డి, ఏసీఎంఓ ఉద్ధవ్, ఏటిడిఓ చిరంజీవి, పాఠశాల సిబ్బంది,అభినందించారు.

### ఉచిత కుట్టు మిషన్ల కోసం
## దరఖాస్తుల స్వీకరణ
### జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి రాజేశ్వరి

**మంచిర్యాల, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద అర్హత గల క్రైస్తవ మైనార్టీ మహిళల నుండి ఉచిత కుట్టు మిషన్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో tgobmms.cgg.gov.i వెబ్సైట్ నందు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, అర్హులైన క్రైస్తవ మహిళలు ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంలలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పీసీసీ అధ్యక్షుడికి వినతి..



**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
లంబాడీ ఐక్య వేదిక సభ్యులు ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేక ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, టీపీపీసీ మహేష్ గౌడ్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో గిరిజన విద్యార్థులు 400-500 కిలోమీటర్ల దూరం ప్రయాణించి చదువు కోసం సమస్యలను ఎదుర్కొంటున్నారని, అందుకే 100% సీట్లు కేటాయించేలా ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.

## బీజేపీ నేత రమేశ్ బిధూరి వ్యాఖ్యలను ఖండించిన సీతక్క

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ నేత రమేశ్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రియాంకా గాంధీ మీద ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రమేశ్ బిధూరి వ్యాఖ్యలు యావత్ మహిళాలోకానికి అవమానకరమన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో ఆమె మాట్లాడారు. ఆయన వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## వివిధ రకాల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..

**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పొరుగు సేవల పద్ధతిన 52 వివిధ రకాల పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో 15 ల్యాబ్ అటెండెంట్, 7 డాటా ఎంట్రీ ఆపరేటర్, 3 రేడియోగ్రాఫిక్ సాంకేతిక నిపుణులు, 3 సి. టి. స్కాన్ టెక్నీషియన్, 2 ఈ. సి. జి. టెక్నీషియన్, 4 అనస్తీషియా టెక్నీషియన్, 4 దోభి/ ప్యాకర్స్, 2 ఎలక్ట్రీషియన్, 1 ప్లంబర్, 1 డ్రైవర్ (భారీ వాహనం), 4 థియేటర్ అసిస్టెంట్, 2 గ్యాస్ ఆపరేటర్, 4 వార్డ్ బాయ్ పోస్టులు పొరుగు సేవల పద్ధతిన భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈనెల 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో కార్యాలయ పని వేళలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారం, విద్యార్హత, ఇతర వివరాల కోసం కళాశాల వెబ్ సైట్ https://gmckumrambheemaaifabad.org, జిల్లా అధికారిక వెబ్ సైట్ asifabad.telangana.gov.inలలో సంప్రదించవచ్చుని, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి





## ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని కుటోద గ్రామంలోని భీమయ్యక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద రూ:2.5 లక్షలతో ఏర్పాటుచేసిన నీటి సరఫరా విద్యుత్ మోటార్ ను ప్రారంభించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యపై దృష్టి సారించాలని యువకులకు సూచించారు. క్రీడలతో మానసిక ప్రశాంతత పాటు శారీరక దృఢత్వం పెంపొందించుకోవచ్చని తద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు సిడం శంకర్, తిరుపతి, జంగు, పావుగ, భీము, రాము, సోము, జైతు తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబితా విడుదల



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
ఎస్.ఎస్.ఆర్.- 2025లో భాగంగా జిల్లాలోని 3 శాసనసభ నియోజకవర్గాలకు చెందిన తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నూతన ఓటరు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 6,7,8 ద్వారా అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి ముసాయిదా జాబితా ప్రచురణ, ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించి, పరిష్కరించి భారత ఎన్నికల సంఘం అనుమతి పొంది తుది ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని తెలిపారు. తుది జాబితా ప్రకారం 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 96 వేల 964 మంది పురుషులు, 99 వేల 49 మంది మహిళలు, 7 మంది ట్రాన్స్ జెండర్లు, 8 మంది ఎన్.ఆర్.ఐ., 141 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 88 వేల 109 మంది పురుషులు, 90 వేల 286 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్ జెండర్లు, ఇద్దరు ఎన్.ఆర్.ఐ., 178 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గంలో 1 లక్షా 39 వేల 306 మంది పురుషులు, 1 లక్షా 42 వేల 421 మంది మహిళలు, 26 మంది ట్రాన్స్ జెండర్లు, 26 మంది ఎన్.ఆర్.ఐ., 364 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 శాసనసభ నియోజకవర్గాలలో 3 లక్షల 24 వేల 379 మంది పురుషులు, 3 లక్షల 31 వేల 756 మంది మహిళలు, 46 మంది ట్రాన్స్ జెండర్లు, 39 మంది ఎన్.ఆర్.ఐ.లు, 683 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. తుది ఓటరు జాబితాను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, తహశీల్దార్, రాజస్వ మండల అధికారులు కార్యాలయాలు, సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.

### పకడ్బందీగా పారిశుధ్య
## నిర్వహణ చేపట్టాలి



**బెల్లంపల్లి, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బెల్లంపల్లిలో సోమవారం ఆయన పర్యటించారు. కూరగాయల మార్కెట్, డంపింగ్ యార్డ్, అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూరగాయల మార్కెట్లో వ్యాపారులకు కనీస సదుపాయాలకి లోటు లేకుండా చూడాలన్నారు. మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం ఉండాలన్నారు. ప్రతి రోజూ ఇంటి నుంచి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. చెత్తలో ఉపయోగపడే వాటిని వేరుచేసి షెగ్రీగేషన్ షెడ్డు కు తరలించాలని కోరారు. వాటిని సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని సూచించారు. కన్నాల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద అమృత్ 2.0 శుద్ధ జలం పథకం నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఉన్నారు.

### ఆదివాసీ ఉపాధ్యాయ
## క్యాలెండర్ ఆవిష్కరణ

**బెజ్జూర్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బెజ్జూరు మండల విద్యాధికారి సునీత చేతుల మీదుగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ మాట్లాడుతూ జీఓ నెం 3 చట్టం చేయాలని అన్నారు. ప్రభుత్వం ఎస్ఎస్ఎ కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారిని తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చింటపూరి రాజారాం, సోమిని ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య,రమేష్,రాములు, హన్నత్, పరదేశి ఆదివాసీ పెద్దలు సకరాం, తిరుపతి, మండల సర్మెడి శంకర్ పాల్గొన్నారు.











# నిర్మల్ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేస్తాం

- నిర్మల్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియచెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం..
- కలెక్టర్ అభిలాష అభివన్‌ను అభినందిన మంత్రి సీతక్క
- ధూంధాంగా సాగిన నిర్మల్ ఉత్సవాలు
- పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
- మంత్రికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- ఆకట్టుకున్న వివిధ రరకాల స్టాళ్లు.. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు



**నిర్మల్ చరిత్రను భావితరాలకు అందజేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. నిర్మల్ ఉత్సవాల 2వ రోజు సోమవారం రాత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి సీతక్కకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిర్మల్ చరిత్రపై పరిశోధనలు జరిపి భవిష్యత్ తరాలకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వినూత్నంగా జిల్లాలో నిర్మల్ ఉత్సవాల పేరిట ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాషను మంత్రి అభినందించారు.**

**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)** నిర్మల్ ఉత్సవాల 2వ రోజు సోమవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి సీతక్కకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, నిర్మల్ చరిత్రపై పరిశోధనలు జరిపి భవిష్యత్ తరాలకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మాహిళా, శిశు, సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. వినూత్నంగా జిల్లాలో నిర్మల్ ఉత్సవాల పేరిట ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్‌ను మంత్రి అభినందించారు. నిర్మల్ జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియచెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అని తెలిపారు. నిర్మల్ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రయివేట్, మహిళా స్వయం సంఘాలచే ఏర్పాటు చేసిన స్టాళ్లు గొప్పగా ఉన్నాయని అభినందించారు. ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ నిర్మల్‌కు ఘనమైన చరిత్ర ఉందని, బయట ప్రపంచానికి తెలిపేలా ఇలాంటి ఉత్సవాలు నిర్వహించుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లా చరిత్రను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క, ఇతర ప్రజాప్రతినిధులకు సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. జిల్లా అధికారులతో మంత్రి గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీలు అవినాష్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.












# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిష్కరించడం పై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వాంకిడి మండలం గోయగామ్ పంచాయితీ గోండు కూడా గ్రామానికి చెందిన మడావి రామ్ షావ్ తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని, ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కు చెందిన అన్నం సత్తమ్మ ప్రజా పాలన దరఖాస్తులు తన ఆధార్ కార్డు నెంబరు తప్పుగా వచ్చినందున సరిచేయాలని, తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన కడారి శివయ్య తన తండ్రి పేరిట మండలంలోని గంభీరావుపేట, దొండ్ల, ఏదులపహాడ్ గ్రామ శివారులలో గల భూమిని తన సహోదరుల పేరిట సమానంగా పట్ట చేయాలని, మహారాష్ట్ర- గడ్చిరోలి జిల్లా చామోర్శి తాలూకా టాకిరి గ్రామానికి చెందిన చింతం శ్రీదేవి వాంకిడి గ్రామ శివారులో గల పట్టాను రద్దు చేయాలని, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని నేగాంబస్తీకి చెందిన జడల శారద తన భర్త పుట్టుకతో శారీరక దివ్యాంగుడు అయినందున తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కౌటాల మండలం సదాశివపేటకు చెందిన హరిదాస్ తనకు స్వయం ఉపాధి పొందుటకు బ్యాంకు రుణం ఇప్పించాలని, చింతల మానేపల్లి మండలం కర్జవెల్లి గ్రామానికి రౌతు జనాభాయి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కాగజ్ నగర్ మండలం నజురుల్ నగర్ కు చెందిన మీరా రాణి మండల్ తన సహోదరులు తనకు తెలియకుండా తన పేరిట గల పట్టాను వారి పేరిట చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అట్టి పట్టాను రద్దు పరచి తన పేరిట మార్పు చేయాలని, ఆసిఫాబాద్ మండలం తుమరిగూడకు చెందిన సిర్పం సుందర భాయ్ తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ పలువురు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం



మంచిర్యాల, జనవరి 6 (ప్రభాత సమాచారం)

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు అమలు సందర్భంగా ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు సోమవారం క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. క్యాబినేట్ ఆమోదం తెలపడంతో బాణసంచాలు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి జాబ్ క్యాలెండర్ ప్రకారం 24 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతు భరోసాపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమ ర్శించారు. ఎవరైతే వ్యవసాయం చేస్తారో వారికి పెట్టుబడి సాయం కింద అందిస్తామన్నారు. బీడు భూములకు, రాళ్లు, రప్పల భూములకు ఇవ్వడం జరగదన్నారు. పెద్దల జేబులు నింపేందుకే బీఆ ర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కార్యక్రమాన్ని చేప ట్టిందని విమర్శించారు. వారి హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. త్వరలో 10 నుంచి 12 లక్షల రేషన్ కార్డులను అందజేస్తా మని, దీనికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామన్నారు. ప్రజలను విస్మరించడం వల్లనే బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిం చారన్నారు. కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు వారి ప్రాణాలను తెగించి కరోనా కాలంలో, ముంపు సమయంలో పార్టీ పిలుపు మేరకు ముందుకు వచ్చి సాయం చేశారని, వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. బీజేపీ అంటేనే భారతీయ ఝూటా పార్టీ అని, ఎన్నికల సమయంలో చైనా, పాకిస్తాన్, రాముడు, కృష్ణుడు అంటూ ప్రజలను మభ్యపెడుతూ రాజకీయం చేస్తుందన్నారు. అది కేవలం పెట్టుబడిదారి పార్టీ అని విమర్శించారు. మున్సిపల్ వైస్ చర్మన్ మహేష్, నాయకులు పూదరి తిరుపతి, చిట్ల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు నరేష్ పాల్గొన్నారు.

### కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రిని
## కలిసిన ఎమ్మెల్యే పాల్వాయి



కాగజ్‌నగర్, జనవరి 6 (ప్రభాత సమాచారం)

సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రూ.430 కోట్లతో నిర్మించిన అధునాతన చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన రైల్వే శాఖ సహాయ మంత్రి వర్యులు సోమన్న ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గానికి సంబంధించిన పలు రైల్వే అంశాలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం రైల్వే శాఖ సహాయ మంత్రివర్యుల తో కలిసి హాఫీజ్ పేట వరకు ప్రత్యేక రైల్లో ప్రయాణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ రైలు యాత్రి సేవాసమితి ప్రతినిధులు ప్రయాగ్ తివారి పాల్గొన్నారు.



### విశ్వకర్మ పథకాన్ని కుమ్మరులు
## వినియోగించుకోవాలి
### నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)

కుమ్మరి జాగృతి, వెల్ఫేర్ సొసైటీ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి విశ్వకర్మ పథకాన్ని కుమ్మరులందరూ వినియోగించుకోవాలని సూచించారు. నిర్మల్‌లో నిర్మించనున్న నూతన సంఘ భవన నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. కుమ్మరి వృత్తిని ఆధునికరించడానికి నిర్మల్ జిల్లాలో అధునాతన మట్టి పాత్రల తయారీ శిక్షణ కేంద్ర ఏర్పాటుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి జాగృతి నిర్మల్ జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్, నిర్మల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, ప్రధాన కార్యదర్శి రాజారపు శ్రీనివాస్, నిర్మల్ రాజకీయ విభాగం అధ్యక్షులు పోతుగంటి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోడిశెట్టి గంగాధర్, సెక్రెటరీ కొత్తపల్లి నగేష్, నాంపల్లి గణేష్, సలిగంటి దేవన్న, కొత్తపల్లి రాజశేఖర్, సిలారి సతీష్, కొత్తపల్లి మహేష్, తోడిశెట్టి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఫోక్ సాంగ్‌ను రిలీజ్ చేసిన
## రూరల్ ఎస్సై సందీప్ కుమార్




కాగజ్‌నగర్, జనవరి 6 (ప్రభాత సమాచారం)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ కుమార్ చేతుల మీదగా న్యూ ఫోక్ సాంగ్ ఎర్ర ఎర్ర చీరాలోన ఎముస్నమ్మవే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను శ్రుతి మ్యూజిక్ ద్వారా అందించగా పాట లిరిక్స్, ట్యూన్ ను కాగజ్‌నగర్ మండలం కడంబ గ్రామానికి చెందిన, జెల్ల శ్రీశైలం యాదవ్ అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఇంత చక్కని పాటను అందించిన సింగర్ జెళ్ళ శ్రీశైలం యాదవ్ ను టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లిరిక్ రైటర్ దేవదాసు, కడంబ గ్రామస్థులు డ్యాన్సర్ మధు బూరం మహేష్ నానబోయిన శ్రీశైలం యువకులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు పోలీసుల అండ

కాసిపేట, జనవరి 6 (ప్రభాత సమాచారం)

ఆదివాసి కుటుంబాలకు పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పేర్కొన్నారు. కాసిపేట మండలంలోని రొట్టపల్లి గ్రామంలో సోమవారం ఆదివాసీలకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివాసీలతో సహపంక్తి భోజనం చేసిన ఏసీపీ మాట్లాడుతూ ఆదివాసీల పిల్లలు ఉన్నత విద్య అభ్యసించాలని సూచించారు. ఆదివాసీల సంక్షే మం కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు.



## రైతుభరోసా రూ.15 వేలు ఇవ్వాలి : మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



లక్షెట్టిపేట, జనవరి 6 (ప్రభాత సమాచారం)

సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఊత్కూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు మాట్లాడుతూ యేటా రైతుకు పంట పెట్టుబడికి రూ.15వేలు ఇస్తామంటూ ఏడాది అనంతరం రూ.12వేలు ఇస్తామనడం సరికాదన్నారు. నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు, రైతులు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రైతులకు రూ.15వేలు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పోలీసులు నాయకులకు నచ్చజెప్పడంతో రాస్తారోకో విరమించారు. డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, కౌన్సిలర్ చాతరాజు రాజన్న, దండేపల్లి మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్ పాల్గొన్నారు. రైతులను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నాడని చెన్నూరులో బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతు భరోసా యేటా రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలు ఇస్తామనడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం చెన్నూరు పట్టణంలో ధర్నా నిర్వహించారు. రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఏడాదిగా రైతు భరోసా రూ. 15 వేలు ఇస్తామని ఊరించి రూ. 12 వేలు ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని తెలిపారు. మాయమాటలు చెప్పి రైతులతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక అన్యాయం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకొన్నామన్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు రైతులకు మద్దతుగా ధర్నా నిర్వహించారు. చెన్నూరు నియోజకవర్గ నాయకుడు రాజారమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తానని మాట ఇచ్చి చివరకు రూ. 12 వేలు ఇస్తామని ప్రటించడం రైతులను మోసం చేయడమేనని తెలిపారు. నాయకులు అరవిందరావు, తిరుపతి, లింగస్వామి, జగన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ పూర్తిచేసిన యువకుడికి సన్మానం

కాగజ్‌నగర్, జనవరి 6 (ప్రభాత సమాచారం)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన మొర్లె వినోద్ అనే యువకుడు తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టిఎస్ఎస్పి) పోలీస్ ట్రైనింగ్ పూర్తి చేసి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా సోమవారం గ్రామస్థులు, కుటుంబ సభ్యులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినోద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎక్స్ ఎంపిటిసి నికూరె నాగేందర్ మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన వినోద్ టిఎస్ఎస్‌పిలో ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. వినోద్‌ని మన గ్రామ యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆత్రం సంజీ గ్రామస్థులు చంద్రయ్య, భీమ్రావు, రమేష్, శ్రీను, గోపాల్, శ్యామ్రావు, నారాయణ, సాయి, సాగర్, కృష్ణ, దేటి రమేష్ బాబు, రవి, ఆకాష్ సంతోష్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది




జన్నారం, జనవరి 6 (ప్రభాత సమాచారం)

పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తను గుర్తిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ పసివుల్లాతోపాటు పది మంది డైరెక్టర్ల చేత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవుల కోసం ఎవరూ నిరాశ పడవద్దని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేం దుకు కార్యకర్తలకు అవకాశం కల్పిస్తామన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు అందుబాటులో ఉండాల న్నారు. అనంతరం పాలకవర్గాన్ని ఘనం గా సన్మానించారు. జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ షాబోద్దీన్, సెక్రెటరీ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముజాఫర్ అలీఖాన్, పొనకల్ సహకార సంఘం చైర్మన్ అల్లం రవి, పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## ప్రజలు పదేపదే ప్రజావాణికి రాకుండా సమస్యలు పరిష్కరించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం పొట్యాల గ్రామానికి చెందిన తిరుమలేష్, అర్క నారాయణలు పొట్యాల్, కొంపల్లి గ్రామాలలో దాదాపు 300 జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం పొట్యాల నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం పెద్దపేట గ్రామానికి చెందిన అరికిల్ల విజయ తాను కూలీ పని చేసుకుంటూ తడకల ఇంటిలో నివసిస్తున్నామని, తమకు ఒక ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన జాడి (వడాల) పెంటయ్య తనకు గల వ్యవసాయ భూమి నల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండల కేంద్రానికి చెందిన బన్న రోషిత్కుమార్ సరైన సమాచారం లేకపోవడంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తన వివరాలు ఇవ్వలేక పోయానని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు, 6 గ్యారంటీలను కళాజాతల ద్వారా ప్రజలలోకి తీసుకువెళుతున్నామని, తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం దస్నాపూర్ గ్రామానికి చెందిన గురుండ్ల చంద్రమొర గొర్లపల్లి గ్రామ శివారులో గల తన భూమి ఆర్ఆర్ కొత్త కాలనీలో పోయినట్లుగా చూపుతుందని, తన భూమిలో ఎలాంటి భూసేకరణ జరుగలేదని, ఈ విషయమై విచారించి తనకు పట్టా పాస్ పుస్తకం ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామానికి చెందిన కుశ్నపెల్లి వనిత తాను ఇంటర్, టి.టి.సి. పూర్తి చేస్తానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ది నేషనల్ అంబేద్కర్ సేన సంస్థ ప్రతినిధులు తమ దరఖాస్తులో మందమర్రిలో వైద్య కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. నస్పూర్ మండలం ఆర్దర్ కాలనీ-సింగాపూర్కు చెందిన అట్నపురం రాయమల్లు తనకు గ్రామంలో ఉన్న భూములు సింగరేణి సంస్థ ఓపెన్కాస్టులో కోల్పోయామని, తన కుమారుడికి సింగరేణిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 29 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం స్థానిక పెన్ గంగా గెస్ట్ హౌస్ లో మంత్రి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించిన కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం.





## క్వార్టర్ నిర్మాణానికి భూమి పూజ



**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపల్ క్వార్టర్స్ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. రూ. 61 లక్షల నిధులతో ఈ భవన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బిజెపి నాయకులు రావుల రాంనాథ్, సత్య నారాయణ గౌడ్, రాజు, అరవింద్, రాజు, నరేందర్, శంకర్, కమల్ నయన్, భూపతి రెడ్డి, భాస్కర్, రమేష్, జమాల్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి




**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
బాలల సంక్షేమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌తో కలిసి పోలీసు, రెవెన్యూ, కార్మిక,విద్య,వైద్యశాఖల అధికారులు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు, బాలల పరిరక్షణ అధికారులు, బాలల సంక్షేమకమిటీ ప్రతి నిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల1నుంచి 31వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా 14ఏళ్ల లోపు వయసు గల బాలబాలికలు ఎట్టి పరిస్థితుల్లో బాలకార్మికులుగా ఉండకూడదన్నారు. ఇటుక బట్టీల తయారీ, ఇతర పరిశ్రమలు, హెూటళ్లు, వ్యవసాయరంగం, ఇతర ఏ రంగంలో అయిన బాలకార్మికులను నియమించుకుంటే సంబంధిత యజమానులపై కేసు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా బాల కార్మికులు పనులలో ఉంటే చైల్డ్‌కేర్ నంబరు 1098కు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో సంక్షేమాధికారి భాస్కర్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, ఎస్పీ అభివృద్ధి అధికారి సజీవన్, బాలల సంరక్షణ అధికారి మహేష్ పాల్గొన్నారు.

# ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలి

## నిర్మల్ జిల్లా జానకి షర్మిల

**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
స్వీకరించిన ఫిర్యాదుదారుల పిర్యాదులను వెంటది వెంట పరిష్కరించాలని జిల్లా ఎస్పి జానకి షర్మిల అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు, సలహాలు చేయడం చేశారు .ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవచ్చన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని ఆమె తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక

# విధానాలను మానుకోవాలి

**కాగజ్‌నగర్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ హితవు పలికారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణం లోని రిటైర్మెంట్ భవన్ లో మతోన్మాదం-రాజ్యాంగం పరిరక్షణ అనే అంశంపై జరిగిన సెమినార్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ గారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని, ప్రయత్నం చేస్తుందని రాజ్యాంగం హక్కులు కల్పించింది అనీ దాన్ని రద్దు చేసి వాటిని అరించే ప్రయత్నం చేస్తుంది. అన్నారు. మతాల మధ్య విద్వేషాన్ని సృష్టించే ప్రయత్నం చేసి ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందని.అనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్పొరేట్ శక్తులే ప్రయోజనం పొందుతున్నాయని ,కార్మికులకు రైతులకు ,సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం పొందడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్‌ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత ,సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం, ట్రేడ్ యూనియన్ హక్కులు అగమ్యగోచరంగా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే బీజేపీ పాలిత ప్రాంతాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం రద్దుచేసి 12 గంటల పని దినాన్ని అమలులోకి తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న రైతు ప్రేమ అని చెప్పుకుంటున్న మన ప్రధాని నరేంద్ర మోడీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను




నిరసించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు, పెన్షన్ 10000 రూపాయలు అందించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని, తమ నిజమైనా దేశభక్తిని చాటుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చేతల్లో బహుళ జాతి కంపెనీలకు సేవలు చేస్తూ మాటల్లో మాత్రం దేశభక్తి గురించి గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులు, క్షేత్ర సహాయకులు, వివోఏలు తదితర పథకాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా శ్రమదోపిడికి ప్రభుత్వాలే పాల్పడుతున్నాయని విమర్శించారు. ఈ సెమినార్ సిఐటియు జిల్లా అధ్యక్షులు జె రాజేందర్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం. శ్రీనివాస్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మల్లేశ్వరి ఆశా యూనియన్ జిల్లా పద్మ ,మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకురాలు మాయ, బిల్డింగ్ యూనియన్ నాయకులు గౌస్.మధు తదితరులు అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.



# గడువులోగా వందశాతం ఉత్పత్తి సాధించాలి

## సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి.వెంకటేశ్వర్ రెడ్డి

**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి బెల్లంపల్లి ఏరియాకు నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని వందశాతం సాధించాలని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి.వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. బెల్లంపల్లి ఏరియాలో సోమవారం పర్యటించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్‌తో కలిసి కై రిగూడ ఓసీపీని సందర్శించారు. ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఉత్పత్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం క్వారీ లోపలికి వెళ్లి పనిస్థలాలు సందర్శించారు. వెస్ట్ వ్యూ పాయింట్ నుంచి ఓసీపీ పని స్థలాలు, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను వీక్షించారు. ఆయన మాట్లాడుతూ వందశాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ఓబీ వెలికితీత పనుల్లోనూ వృద్ధి సాధించాలని అన్నారు. అనంతరం గోలేటి టౌన్షిప్ లోని భీమన్న స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ను సందర్శించారు. వృథాగా పడి ఉన్న సామగ్రిని ఉపయోగించి ఓపెన్ జిమ్ పరికరాలు తయారు చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన జీఎం శ్రీనివాస్, ఈపీ ఆపరేటర్ మురహరిరావును అభినందించారు. మైదానంలో ఏర్పాట్లు సైతం బాగున్నాయని కితాబిచ్చారు. ఉద్యోగులు, గ్రామస్తులు ఓపెన్ జిమ్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, వీరన్న, మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

# చైనా మాంజాతో జాగ్రత్త

## ముథోల్ ఎస్సై సంజీవ్ కుమార్




**ముథోల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
సంక్రాంతి వేళ గాలిపటాలు ఎగరవేయడానికి నిషేధిత చైనా మాంజా దారాన్ని ఉపయోగించరాదని ముథోల్ ఎస్ఐ సంజీవ్ కుమార్ సోమవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. చైనా మాంజా ఎంతో ప్రమాదకరమని, తెలిసినా విచ్చలవిడిగా అమ్ముతుండటం నేరమన్నారు.దీంతో మనుషుల ప్రాణాలకు, పక్షుల ప్రాణాలకు ముప్పు పొంచి వుందిఅని పేర్కొన్నారు. చైనా మాంజాను ఎవరైనా అమ్మిన, ఉపయోగించిన చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవిషయంను ప్రతి ఒక్కరు గమనించి చైనా మంజాను ఉపయోగించకుండా చూడాలన్నారు.

# ఆత్మహత్యాయత్నం

- పోలీసుల వేధింపులే కారణమని ఆరోపణ
- పోలీసులు ఎలాంటి వేధింపులు చేయలేదని కన్నెపల్లి ఎస్సై గంగారం వెల్లడి...

**మంచిర్యాల, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
పోలీసుల వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మంచిర్యాలలోని ఎన్టీఆర్ నగర్ చెందిన చింతల కృష్ణ మనోహర్ వయసు (16) సంవత్సరాలు సోమవారం ఉదయం ఆత్మహత్యయత్నం చేయడంతో అతన్ని కుటుంబ సభ్యులు మంచిర్యాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం కన్నెపల్లి ఎస్సై ఆదివారం సాయంత్రం నన్ను, మా బావ వారణాసి రమేష్ ఇష్టానుసారంగా కొట్టాడు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేయడంతో ఇంటర్ చదువుకునే నేను దెబ్బలకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడంతో మా కుటుంబ సభ్యులు నన్ను ఆస్పత్రిలో చేర్పించారు. గత నెల డిసెంబర్ లో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆటోను పోలీసులు పట్టుకొని కేసుచింతల మనోహర్, చింతల సుధాకర్‌లను నమోదు చేసి ఆటోను సీజ్ చేశారు. పోలీసులు ఎలాంటి వేధింపులు చేయలేదని కన్నెపల్లి ఎస్సై గంగారం తెలిపారు. పిడిఎఫ్ అక్రమ రవాణా కేసు నుండి ఆటోను విడిపించుకున్నందుకే పోలీస్ స్టేషన్‌కు వచ్చారని ఆటోను విడిపించుకునేందుకు రిలీజింగ్ ఆర్డర్ తీసుకురావాలని తెలిపామని వేధింపులకు పాల్పడలేదని తెలిపారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## జిల్లా కలెక్టర్‌కు ఏఎన్ఎంల వినతి



**బెజ్జూర్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు గత పది నెలల నుండి వేతనాలు లేకపోవడం వలన చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఫిర్యాదుల విభాగంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతి పత్రాన్ని అందజేశారు. వేతనాల కోసం అనేకసార్లు మీ దృష్టికి తీసుకొచ్చిన ఒక్క నెల వేతనం కూడా రాలేదని, 24 గంటల పాటు స్థానికంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నామని వేతనాలు లేక చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము. కుటుంబ పోషణ భారమవుతుందని అప్పులు కూడా పుట్టే పరిస్థితి లేదని కావున మీరు జోక్యం చేసుకొ తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించేలా కృషి చేయగలరని కోరారు. లేనియెడల 15 రోజుల తర్వాత విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, శ్రీనివాస్,ఎ ఎన్ ఎం సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వరి, కృష్ణవేణి, సునీత, శ్రీదేవి సుజాత, లలిత, సునీత పంచపుల, మారు బాయి, బద్రు బాయి తదితరులు పాల్గొన్నారు.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కిషన్

**మంచిర్యాల, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మీ- సేవలో నిర్ణీత తేదీలలో స్లాట్ బుక్ చేసుకుని, నూతన సర్టిఫికెట్, కాలపరిమితి పూర్తి అయిన వారు రెన్యువల్ కొరకు సకాలంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాలకు హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 9, 17, 22, 30 తేదీలలో శారీరక వికలాంగులు-ఆర్థో (60), 20వ తేదీన మూగ, చెవుడు (50), 24న కంటిచూపు (25), 28న మానసిక వికలాంగులు (50) లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మీ-సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకొని వెయింట్ లిస్టు నందు ముందు ఉన్న వారి మొబైల్ నంబర్కు సదరం క్యాంపు రావలసిన తేది మెసేజ్ వస్తుందని, మెసేజ్ వచ్చిన వారు మాత్రమే కేటాయించిన తేదీలలో సదరం శిబిరానికి సంబంధిత పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సదరం ధృవపత్రం కాలపరిమితి ముగిసి రెన్యువల్ కొరకు ఈ నెల 8వ తేదీన ఉదయం 11.30 గం॥లకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అభ్యర్థులు సకాలంలో శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# చైనా మాంజాతో ఇద్దరికి గాయాలు

**ఖానాపూర్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
చైనా మాంజాతో సోమవారం పట్టణానికి చెందిన ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. పట్టణంలోని విద్యానగర్కు చెందిన పరిమి చంద్రవిలాస్తో పాటు కడెం మండలం మాసాయిపేట కు చెందిన ఎట్టం ఎర్రన్న విద్యానగర్ నుంచి బస్టాండ్కు వేర్వేరుగా ద్విచక్రవాహనాలపై వచ్చే క్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రధాన రహదారిపై మాంజా దారం అడ్డుగా వచ్చింది. దీంతో చంద్రవిలాస్ గొంతుకు మాంజా కోసుకుపోవడంతో తీవ్ర రక్తస్రావం అయ్యింది. అదే సమయంలో మాంజాను గమనించి ఎర్రన్న చేతితో మాంజాను అడ్డుకునే ప్రయత్నం చేయగా చేతి వేళ్లకు గాయమైంది. స్థానికులు వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



# పీఏసీఎస్‌లో నగదు చోరీ

**తలమడుగు, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గుర్తు తెలియని దుండగులు చొరబడ్డారు. ఆఫీస్‌కు సంబంధించిన 42000 వేల నగదును అపహరించారని అధికారులు తెలిపారు. ఎప్పటిలాగానే సోమవారం ఉదయం ఆఫీస్ ఓపెన్ చెయ్యడానికి వచ్చిన అటెండర్ ఆఫీస్ రూమ్ గల తాళాన్ని పగలగొట్టి ఉండడం చూసి ఈ విషయాన్ని పై అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న సీఈఓ మోతె శ్రీనివాస్ అక్కడికి చేరుకొని జిల్లా ఉన్నతధికారులకి చైర్మన్ మరియు పోలీస్ క్లూస్ టీంకి విషయం తెలుపడం తో హుటా హుటిన అందరు వచ్చి చోరీకి గురైన ఆఫీస్‌ను చుట్టు పక్కల ప్రాంతాన్ని పరిశీలించారు. నిందుతులను తొందరగా పట్టుకో వాలని అధికారులను ఆఫీస్ సిబ్బంది కోరారు.

# పురుగుల మందుతాగి ఆత్మహత్య

**ఉట్నూర్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
మూడేళ్ల క్రితం అనారోగ్యంతో తల్లి మృతి చెందింది.. మద్యానికి బానిసై తండ్రి పురుగుల మందు తాగి మృతి చెందాడు. ఈ ఘటన వల్ల ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు. ఈ హృదయకార ఘటన సోమవారం ఉట్నూర్ మండలంలోని దిందా గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏందా గ్రామానికి చెందిన రవీందర్ (42) కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. మృతిని భార్య 3 ఏళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుండి పిల్లలతో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో భార్య మృతి చెందడంతో ఒంటరి తనానికి గురై మద్యానికి బానిసైయ్యాడు. మద్యం మత్తులోనే పురుగుల మందు ఆదివారం రాత్రి తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. ఆయన మృతితో ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు. తండ్రి మృతదేహం వద్ద పిల్లల రోదనలు మిన్నంటాయి. మూడేళ్ల కాల వ్యవధిలో తల్లి, తండ్రి మృతి చెందడంపై గ్రామంలో విషాదాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబానికి సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అటవీ అధికారులపై దాడి..

**ఇచ్చోడ, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కేశపట్నం గ్రామంలో అటవీశాఖ అధికారులపై దాడి చేసిన ఘటనలో పలువురు మూల్తానీల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి సోమవారం తెలిపారు. కేశపట్నం గ్రామానికి చెందిన కొంత మంది కలప స్మగ్లర్ల ఆచూకీ కోసం వెళ్లిన అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన ఘటనలో షేక్ జైను, షేక్ అతుల్, షేక్ పిద్దుల్, షేక్ ముజ్జు, షేక్ అఫ్రోజ్, షేక్ వాసిం, షేక్ జావుల్, షేక్ కరీం, షేక్ హసన్‌తో పాటు కొంతమందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

జనరల్ GENERAL NEWS




## రైతుల అభివృద్ధికి వ్యవసాయ మార్కెట్ కమిటీ
# పాలకవర్గం కృషి చేయాలి

■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ కొలువు దీరిన ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం

**ఇంద్రవెల్లి, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
రైతులకు అన్ని విధాలుగా మేలు చేకురేలా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూరేలా పాలకవర్గాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతన్నలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త జనం మెచ్చే నాయకుడిగా ఎదగాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.పార్టీనే నమ్ముకొని ఉన్న వారికీ సమూచిత న్యాయం చేస్తామన్నారు. రాబోయే



రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో సబ్బండ వర్గాలకు న్యాయం చేకురేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...**
సబ్బండవర్గాల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో 90 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.



పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.త్వరలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్,నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీడీ కార్మికులకు 26 రోజులు పని కల్పించాలి

**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
కార్మికులకు నెలలో 26 రోజులు పని కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ బీడీ యాజమాన్యం కేవలం పది రోజులు రోజుకు సగం దినం పని మాత్రమే కల్పించడంతో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. జిల్లాలో ఒకే బీడీ యజమాని రెండు రకాలుగా పని దినాలు ఇస్తుంటే కార్మికులు గందరగోళానికి గురవుతున్నారన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.బక్కన్న, ఉపాధ్యక్షుడు రామ లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, నాయకులు కే.లక్ష్మి, సుజాత, లావణ్య, సునీత, రమేశ్, గంగాధర్, గజ్జారాం, ముత్యం, సత్యం పాల్గొన్నారు.



## గిన్నెరకు చేరిన
# నాగోబా ప్రచార రథం

**ఇంద్రవెల్లి, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల ఆరాధ్యదైవం కేస్లాపూర్ నాగోబా జాతర పురస్కరించుకుని కేస్లాపూర్ నాగోబా మూరాడి నుంచి ఈ నెల 3న ప్రారంభించిన ప్రచార రథం సోమవారం మండలంలోని గిన్నెర గ్రామానికి చేరుకుంది. ఈ నెల 7న ఉట్నూర్ మండలంలోని సాలేవాడ, ఈ నెల 8న ఇంద్రవెల్లి మండలంలోని వడగామ్ గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, ఈ నెల 9న తిరిగు ప్రయాణంలో కేస్లాపూర్ గ్రామానికి చేరుకోనుంది. ఈనెల 10న ఉమ్మడి జిల్లా మెస్రం వంశీయులు కేస్లాపూర్ గ్రామంలో ఉన్న నాగోబా మురాడి వద్దకు చేరి పవిత్ర గంగా జలం పాదయాత్రను ప్రారంభించనున్నట్లు నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ తెలిపారు.

## ఏసీబీ డీఎస్పీగా విజయ్ కుమార్

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**



ఏసీబీ డిఎస్పీగా పి. విజయ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు కరీంనగర్ డీఎస్పీ రమణమూర్తి ఇన్చార్జి డీఎస్పీగా కొనసాగారు. ఎట్టకేలకు రెగ్యులర్ అధికారి బాధ్యతలు చేపట్టారు. విజయ కుమార్ 1995 ఎస్సై బ్యాచ్‌కు చెందిన వారు. హైదరాబాద్ సిటీలో ఎస్సైగా, సీఐగా విధులు నిర్వర్తించారు. వికారాబాద్ డీటీసీ వైస్ ప్రిన్సిపాల్గా ఉన్న ఆయనను జిల్లాకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఇన్స్పెక్టర్లు స్వా మి, కిరణ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.



# ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు

■ రైతు భరోసా కింద ఏడాదికి రూ.15వేలు ఇవ్వాల్సిందే ■ ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునే ఉంటాం
■ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలి ■ కేటీఆర్‌పై కేసు కక్ష సాదింపే
■ ప్రతిపక్షం పై రేవంత్ సర్కార్ రీవైజ్ మూడ్‌లో ఉంది ■ ఎమ్మెల్సీ కవిత

**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుభరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని రూ.12వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటామంటే కుదర దన్నారు. ఆదివాసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం సీతకన్ను ప్రదర్శిస్తోందన్నారు. కేసీఆర్ హయాంలో ఆదివాసీలకు 4.5లక్షల ఎకరాలకు 2.5లక్షల మందికి అటవీహక్కు పత్రాలు అందజేశామన్నారు. కేసీఆర్ హయాంలో మొదలు పెట్టిన పథకాలను ప్రభుత్వం కొనసాగించాలన్నారు. సర్వశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని గతంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు చాయి తాగి నంత సులువుగా సమస్య పరిష్కరిస్తామని ఏడాదిగా ఎన్ని చాయ్‌లు తాగారో కానీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి మాత్రం ఆయనకు సమయం దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నా రని ఇందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదు చేశారన్నారు. తాము కేసీఆర్ సైనికులమని, దేనికి భయపడే ప్రసక్తిలేదన్నారు. ధైర్యంతో ప్రభుత్వాన్ని ఎదురుకుంటామని ప్రజలకోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. సమావేశంలో ఆసిఫాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, జిల్లా పరిషత్ మాజీచైర్మన్ రాథోడ్ జనార్ధన్, రవీందర్‌సింగ్, తెబోకా సంఘం నాయకుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు అలీ బీన్ అహ్మద్, సంజీవ్, మాజీ జడ్పీటీసీలు కోవ అరుణ, అజయ్, ద్రుపదబాయి, చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు మర్సుకోల సరస్వతి, రవీందర్, నిసార్ పాల్గొన్నారు.

**శైలజ కుటుంబానికి పరామర్శ..**
వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటూ ఫుడ్ పాయిజన్‌తో మృతిచెందిన మండలంలోని దాబా గ్రామానికి చెందిన విద్యార్థిని శైలజ కుటుంబాన్ని ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. విద్యార్థిని శైలజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థిని తల్లి దండ్రులు చౌదరి మీరాబాయి, చౌదరి తుకారాంకు రూ.2 లక్షల చెక్కు అందజేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామక పత్రం అందజేశారా లేదా తెలుసుకోవాలని ఇంటి నిర్మాణం కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలపై తెలుసుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సూచించారు. శైలజ తమ్ముడు చౌదరి నవునాత్ ఉన్నతచదువులకు అయ్యే ఖర్చులను భరించనున్నట్లు పేర్కొన్నారు. అధైర్యపడొద్దని బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారికిభరోసా ఇచ్చారు. కార్యక్ర మంలో వాంకిడి మాజీజడ్పీటీసీ అజయ్‌కుమార్, బండె తుకారాం, కిర్మిల్లా వినోద్, మండలంలోని మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం..**
జైనూరు ఘటనలో హత్యాచారయత్నానికి గురైన బాధితురాలిని సోమవారం ఎమ్మెల్సీ కవిత పరా మర్శించారు. ఈ సందర్భంగా ఘటన పూర్వపరాలను బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి రూ.2లక్షల చెక్కును అందజేశారు. అనంతరం గ్రామ స్థులు ఎమ్మెల్సీ కవితను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీ మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కవిత నృత్యాలుచేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆత్రం శంకర్, మండల సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్, భీం మనుమడు కుంరం సోనేరావ్, మాజీసర్పంచులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం**
ఎమ్మెల్సీ కవిత సోమవారం ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా కెరమెరిలో మీదుగా వెళ్లడంతో కెరమెరిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్యపడవద్దని రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు.





# తమిళనాడుకు సీఎం కావడం నా కల

ఏదోకరోజు తమిళనాడుకు సీఎం కావడం నా కల అంటూ నటి త్రిష సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇటీవల త్రిష మాట్లాడిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇంతకీ ఈ వీడియోలో ఏం ఉందంటే.. సామాజిక సమస్యలపై పోరాడుతూ, ప్రజా సేవ చెయ్యాలన్నది తన ఆలోచన అని ఈ ఇంటర్వ్యూలో వెల్లడించింది త్రిష. ఇలా చేయాలంటే కేవలం రాజకీయాల వల్లే సాధ్యమని ఆమె అభిప్రాయపడింది. తనకు రాజకీయాల్లోకి వెళ్లాలనే ఆసక్తి చాలా ఉందన్న త్రిష.. ఏదో ఒకరోజు తమిళనాడుకి ముఖ్యమంత్రి కావాలనేది తన కోరిక అని చెప్పుకొచ్చింది. త్రిష కామెంట్స్ చూస్తుంటే ఆమె వచ్చే ఎన్నికల టైమ్ నాటికి రాజకీయాల్లోకి రావడం ఖాయంగానే కనిపిస్తుంది. విజయ్‌కి పోటీగా ఆమె రాజకీయాల్లోకి వస్తుందా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇక 2026 ఏప్రిల్ లేదా మే నెలలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

## నటి త్రిష సంచలన వ్యాఖ్యలు



## 'ఎమర్జెన్సీ' ట్రైలర్ విడుదల

## ప్రధాని పాత్రలో యాక్టింగ్

# అదరగొట్టిన కంగనా

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ రాజకీయాలతో పాటు వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఇందులో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్ శ్రేయాస్ తల్పాడే వంటి వారు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిస్తుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది. ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకున్న 'ఎమర్జెన్సీ' జనవరి 17న థియేటర్స్‌లో రానున్నట్లు అధికారిక కూడా ప్రకటన విడుదలైంది.

## అషు రెడ్డి ట్రెండీ డ్రెస్సులో

# హీటెక్కించేలా..



అందాల అషు రెడ్డి సోషల్ మీడియాలో గత కొంతకాలంగా విపరీతంగా వైరల్ అవుతోంది. రెగ్యులర్ గా ఈ బ్యూటీ తన గ్లామర్ పిక్స్ ని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. అయితే ఈ గ్లామర్ ఫోటో షూట్ లు బాలీవుడ్ హీరోయిన్స్ రేంజ్ లో చాలా ఎక్స్ట్రీమ్ గా ఉంటాయి. కొత్త కొత్త అవుట్ ఫిట్ లతో అటు మోడ్రన్, ఇటు ట్రెడిషన్ ని కలిపేసి ఆషు రెడ్డి ఫోటోషూట్ లతో కలర్ ఫుల్ గా కనిపిస్తూ వస్తోంది. హీరోయిన్స్ కి ఏ మాత్రం తీసిపోని అందంతో ఆమె ఇన్ స్టాగ్రామ్ లో మెరిసిపోతుంది. సోషల్ మీడియాలో జూనియర్ సమంత అనే బ్రాండ్ తో అందరికి చేరువ అయిన ఆషు రెడ్డి తరువాత 'బిగ్ బాస్' రియాలిటీ షోలో పార్టిసిపేట్ చేసి బాగా పాపులర్ అయ్యింది. ఆరంభంలో బొద్దుగా ఉండే ఈ అమ్మడు తరువాత ఫిట్ నెస్ పైన ఫోకస్ చేసి స్లిమ్ లుక్ లోకి మారిపోయింది. జూనియర్ సమంత అనే ఇమేజ్ కి దూరంగా వచ్చి ఆషు రెడ్డిగానే తనకంటూ బ్రాండ్ క్రియేట్ చేసుకుంది. ఇదే బ్రాండ్ తో ప్రస్తుతం ఇన్ స్టాగ్రామ్ ని షేక్ చేస్తోంది. ఈమె ఫోటోలని లక్షల్లో నెటిజన్లు రెగ్యులర్ గా వీక్షిస్తున్నారు. ట్విట్టర్ లో కూడా ఆషు రెడ్డి గ్లామర్ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే ఆషు రెడ్డి తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో బ్లాక్ కలర్ నెట్ టాప్ వేసుకొని అదిరిపోయే లుక్స్ తో ఉన్న ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ ఫోటోలలో ఆషు చాలా గ్లామర్ గా కనిపిస్తోంది. ఫోటోలకి ఆమె అదిరిపోయే క్యాప్షన్ కూడా ఇచ్చింది. నాకు ఎలాంటి స్టైలిష్ అవసరం లేదు. ఎందుకంటే నేనే ఒక స్టైల్ అంటూ మెన్షన్ చేసింది. ఆమె కాన్ఫిడెంట్ ని ఎస్టాబ్లిష్ చేసే విధంగా ఈ ఫోటోలు వాటికి ఆమె పెట్టిన క్యాప్షన్ ఉండటం విశేషం. ఇదే లుక్ ని మెయింటేన్ చేస్తే కచ్చితంగా టాలీవుడ్ లో ఆషు రెడ్డికి నటిగా అవకాశాలు పెరగడం గ్యారెంటీ అని అనుకుంటున్నారు.



# షుగర్ పేషెంట్లు తినాల్సిన పండ్లు..!

హెల్త్ డెస్క్(జనవరి 4) శ్రేష్ట భారతి : డయాబెటిస్ ఈ రోజుల్లో సర్వసాధారణ వ్యాధిగా మారిపోయింది. ఇది వయసుతో సంబంధం లేకుండా చిన్న ,పెద్ద తేడా లేకుండా వస్తోంది. అయితే డయాబెటిస్‌ని పూర్తిగా నయం చేసుకోలేము కానీ, కొన్ని అలవాట్ల వల్ల అదుపులో పెట్టుకోవచ్చు. ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మద్యపానం ధూమపానం మానేయడం తో డయాబెటిస్ ని కాస్త నివారించవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు ఆహారం విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా రక్తంలో షుగర్ వ్యాల్యూస్ పెంచని ఆహారాన్ని వారు ఎంచుకొని తీసుకోవాలి. అయితే ఇప్పుడు డయాబెటిస్ ఉన్నవారు తప్పనిసరిగా తినాల్సిన ఐదు పండ్ల గురించి తెలుసుకుందాం.

**జామ పండు**

ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే జామ పండులో విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే ఫైబర్ రక్తంలో చక్కెరను నెమ్మదిగా తగ్గిస్తుంది. అంతేకాకుండా షుగర్ లెవెల్స్ ని ఆకస్మిక హెచ్చుతగ్గులను నివారిస్తుంది. జాములో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

**మోసంబి**

మోసంబి లో విటమిన్ సితో పాటు పోలేట్, పొటాషియం ఉంటాయి. ఫోలేట్ కొత్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇక పొటాషియం రక్తపోటు నియంత్రించడంలో ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా మోసంబీలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది చక్కెర స్థాయిని వేగంగా పెంచదు.

**పియర్**

పియర్‌లో ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ రక్తంలో షుగర్ వ్యాల్యూస్ ను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇక విటమిన్ కె ఎముకలను బలోపేతం చేస్తుంది. అంతేకాకుండా పియర్ లో ఉండే పెక్టిన్ అనేకరిగే ఫైబర్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

**కివి :**

కివి పండులో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ కె, ఫైబర్, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి. కివిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్త కణాలను రక్షిస్తాయి. ఇది డయాబెటిస్ రోగులకు ఇది ఎంతో మంచిది.

**గ్రీన్ ఆపిల్**

గ్రీన్ ఆపిల్ లో ఫైబర్ విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. గ్రీన్ ఆపిల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్ ని యంత్రించడంలో ఎంతో సహాయపడుతుంది. అయితే విటమిన్ సి మాత్రం రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది.









# స్పీడ్ తగ్గిస్తానంటోన్న మీనాక్షి!



మీనాక్షి చౌదరి కెరీర్ జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతోన్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో అమ్మడు టాలీవుడ్ లో మోస్ట్ వాంటెండ్ భామగా మారుతోంది. ఈ ఏడాది గుంటూరు కారం, లక్కీ భాస్కర్ తో భారీ విజయాలు అందుకుంది. దళపతి విజయ్ తో ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్‌లో స్క్రీన్ షేర్ చేసుకుంది. పాన్ ఇండియాలో రిలీజ్ అయిన వరుణ్ తేజ్ మట్కాలోనూ నటించింది. మెకానిక్ రాకీ తోనూ మురిపించింది. సింగపూర్ సెలూన్ అనే తమిళ సినిమాలోనూ కనిపించింది. ఇలా ఏడాదంతా అమ్మడు సినిమాలతో సందడి చేసింది. ఇక కొత్త ఏడాదిలో సంక్రాంతి కానుకగా సంక్రాంతి కి వస్తున్నాం ? అంటూ ప్రేక్షకుల్ని పలకరించబోతుంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఇందులో అమ్మడు వెంకటేష్ కి ప్రియురాలి పాత్రలో అలరించనుంది. అయితే ఇదే ఏడాది అమ్మడు కొన్ని మార్పులకు ఛాన్స్ ఇచ్చింది. ఇకపై సినిమాలు ఎడెపెడా చేయనని...నంబర్ కోసం కాకుండా మంచి కథలు మాత్రమే ఎంచుకుని పనిచేస్తానని తెలిపింది. 2024 ఒకే ఏడాది అన్ని సినిమాలు రిలీజ్ అవుతాయని ఎప్పుడూ అనుకోలేదని..అదంతా దానంతటదే జరిగిపో యిందని చెప్పుకొచ్చింది. ఇప్పటి వరకూ ఎక్కువగా సినిమాలకే సమయం కేటాయించానని, ఇకపై కుటుంబం కోసం, తన కోసం ఎక్కువగా సమయం కేటాయించాలకుంటున్నట్లు తెలిపింది. మీనాక్షి కెరీర్ ఐదేళ్ల క్రితమే మొదలైంది. తొలి సినిమా ఇచట వాహనములు నిలుపరాదులో నటించింది. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అప్పుడే త్రివిక్రమ్ ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత హిట్ ది సెకెండ్ కేస్ తో మరో హిట్ పడింది. ఖిలాడీ తో వైఫల్యం ఎదురైనా మీనాక్షి జోరును ఆ ప్లాప్ ఆపలేకపోయింది. అప్పటి నుంచి వరుసగా సినిమాలు చేసుకుంటూ బిజీ అయింది. ప్రస్తుతం నవీన్ పోలిశెట్టితో అనగనగా ఒక రాజులో నటిస్తోంది. అలాగే మరో రెండు చిత్రాలు కూడా ఆన్ సెట్స్ లో ఉన్నాయి.

# ఉన్నత చదువులు చదివి ఉత్తమపౌరులుగా ఎదగాలి



**కాసిపేట, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
గిరిజన గూడాల్లోని యువకులు ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ అన్నారు. సోమవారం దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత తిర్మలాపూర్‌లో నిర్వహించిన పోలీసులు మీ కోసంలో మాట్లాడారు. చదువు వల్ల సమా జంలో గౌరవం లభిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు చదువుకుని ఉన్నత ఉద్యోగాలు చేయాలని సూచించారు. పోలీ సులు ఉన్నది ప్రజల భద్రత కోసమేనని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. సంఘ విద్రోహ శక్తులకు సహకరిస్తే అభివృద్ధికి ఆటంకం ఏర్పడి ప్రజా సంక్షేమం దెబ్బతింటుందన్నారు. గ్రామాల్లో అనుమానస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. సమస్యలు ఎదురైతే పోలీసులకు తెలియజేయాలన్నారు. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గిరిజన కుటుం బాలకు దుప్పట్లు, రగ్గులు, సరుకులు అందజేశారు. గిరిజన కుటుంబాలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. మందమర్రి సీఐ శశిదర్‌రెడ్డి, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పోలీసులు, నాయకులు పాల్గొన్నారు.



## 28వ రోజుకు 'సమగ్ర' సమ్మె

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
తమకు ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్లో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె 28వ రోజుకు చేరింది. సర్కారు తీరును నిరసిస్తూ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట గల సమ్మె శిబిరంలో తమ నిరసనను కొనసాగించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోజ్జ నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య తదితరులు సోమవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పడాల రవీందర్, ప్రియాంక, పార్థసారథి, మల్లిక, భోజన్న, ధరమ్ సింగ్, కేశవ్, దేవదర్శన్ పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఆన్‌లైన్ గేమ్
## యువకుడి ఆత్మహత్య

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
ఆన్లైన్ బెట్టింగ్ గేమ్లకు అలవాటుపడి డబ్బులు పోగొట్టుకున్న యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం జైనథ్ మండలంలోని పిప్పరావాడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం.. జైనథ్ మండలం పిప్పరావాడ గ్రామానికి చెందిన అలిశెట్టి సురేశ్ కుమారుడు అలిశెట్టి సాయి (23) గత కొంత కాలంగా అభ్యుదయ పాఠశాలలో వంట మనిషికి సహాయకుడిగా పనిచేస్తున్నాడు. రాత్రి సమయంలో పాఠశాలలోనే నిద్రపోయేవాడు. గత కొంత కాలంగా ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ కు అలవాటు పడ్డాడు. డబ్బులు పోగొట్టుకోవడంతో జీవితంపై విరక్తి చెంది పాఠశాలలో ఉదయం 5 గంటల ప్రాంతంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన పాఠశాల యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వాంకిడిలో కవిత కాన్వాయ్
## అడ్డుకున్న పోలీసులు

**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కాలంలో ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందిన వాంకిడి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాన్వాయ్ ని వాంకిడిలో పోలీసులు అడ్డుకున్నారు. దాబా గ్రామానికి వెళ్లే బైపాస్ రోడ్డు అనుకొనే ఆశ్రమ పాఠశాల ఉండటంతో అటుగా వెళున్న కవిత కాన్వాయ్ రాకుండా బారికేడ్లు పెట్టీ అడ్డుకున్నారు. దీంతో స్థానిక ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్ కారు దిగి పోలీసులతో వాగ్వాదం చేశారు. అయినా పోలీసులు అనుమతించకపోవడంతో వాంకిడి పోలీస్‌స్టేషన్ ముందు రోడ్డు నుంచి యూటర్న్ తీసుకొని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నుంచి దాబా గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
భారత రాజ్యాంగంలో ప్రజలకు కల్పించబడిన హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా జడ్జి కర్ణ కుమార్ ' అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవనంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు, పెన్షనర్లకు కొన్ని చట్టాలను రూపొందించడం జరిగిందని, వృద్ధాప్యంలో నిరాధరణకు గురైతే న్యాయస్థానంలో సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి రాధిక, ఏఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఎంసీ లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

### నూతన జీపీ ఏర్పాటు చేయకపోతే
# ఎన్నికలను బహిష్కరిస్తాం

**తలమడుగు, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండలంలోని పునగూడ గ్రామా పంచాయతీ పరిధి లో గల తొక్కిగూడ శేరిగూడ గ్రామాలను నూతన గ్రామా పంచాయతీగా ప్రకటించా లని లేని పక్షం లో రాబోయే ఎన్నికలను బహిష్కరిస్తాం. అని అక్కడి ప్రజలు నాయకులకు అధికారులకు అల్టిమేటం జారీ చేశారు. సోమవారం తలమడుగు మండల ఎమర్వో రాజ్ మోహన్ కలసి నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత గ్రామా పంచాయతీకి వెళ్లాలంటే ఐదు కిలో మీటర్ల దూరాభారం అవుతుందని వృద్ధులు ప్రజలు అక్కడికి వెళ్లలేకపోతున్నారు తొక్కిగూడ శేరిగూడ కలిపి దాదాపుగా 700 జనాభా ఉందని అందులో 450 పైగా ఓట్లర్లు ఉన్నారు. ఈ విషయం మీద పలుమార్లు అధికారుల నాయకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ విషయం ఏమార్వో రాజ్ మోహన్ మాట్లాడుతూ ఉన్నత అధికారులకు ఈ విషయం తెలుపడం జరిగిందని అలాగే సంబంధిత అధికారులతో మాట్లాడుతానని తెలిపారు.

# భరోసా కేంద్రాన్ని సందర్శించిన జడ్జి



**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రాన్ని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి యువరాజు ఆదివారం సందర్శించారు. కేంద్రంలో పనిచేసే ఉద్యోగుల విధులు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, సంబంధిత ఫైళ్లను తనిఖీ చేశారు. సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. న్యాయమూర్తిని సిబ్బంది శాలువాతో సన్మానించారు. అంతకు ముందు కోర్టు హాల్లో బాలల పరిరక్షణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, డీసీటీవో మహేశ్, భరోసా ఉమెన్ ఎస్సై తిరుమల, లీగల్ అడ్వయిజర్ శైలజ, ఏఎన్ఎం విజయలక్ష్మి, రిసెప్షనిస్టు సుమలత, న్యాయవాది వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# జూనియర్ లెక్చరర్ల సంఘం కార్యవర్గం



**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు చెట్ల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కే.సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా సంజీవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మునవర్ హుస్సేన్, కోశాధికారిగా లక్ష్మీరాజం, అసోసియేట్ ప్రెసిడెంట్లుగా అహ్మద్, సంతోష్, వైస్ ప్రెసిడెంట్గా అబ్దుల్ సాజిద్, లేడీ వైస్ ప్రెసిడెంట్‌గా యాస్మిన్ సుల్తాన్ను ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

### విద్యుదాఘాతంతో
## విద్యార్థి దుర్మరణం

**నిర్మల్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**



విద్యుదాఘాతంతో ఫార్మసీ విద్యార్థి మృతిచెందిన ఘటన వరంగల్ జిల్లా చెన్నారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధి మగ్దుంపురం గ్రామంలోని ఓ ప్రైవేట్ హాస్టల్లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లాకు చెందిన విద్యార్థి అవినాష్రెడ్డి (18) మగ్దుంపురం గ్రామంలోని జయముఖి కళాశాలలో ఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల ఎదురుగా ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటున్నాడు. హాస్టల్లో మోటారు పనిచేయకపోవడంతో వార్డెన్ వివేక్ అవినాష్రెడ్డిని తీసుకెళ్లి మోటారు చూడమని చెప్పినట్లు తెలుస్తోంది. మోటారు పనిచేస్తుందా లేదా అని పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురయ్యాడు. గమనించిన వార్డెన్ కరెంట్ సరఫరాను నిలిపివేసి స్థానిక ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అవినాష్ రెడ్డి మృతి చెందాడు. వార్డెన్ తప్పిదంతోనే అవినాష్ రెడ్డి మృతిచెందాడని స్నేహితులు తెలిపారు. కాగా తల్లిదండ్రులు, మిత్రులు కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై ఎస్సై రాజేశ్ రెడ్డిని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

### సమగ్ర ఉద్యోగుల సంఘం
## నాయకుడి అరెస్టు

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
సమగ్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందరు హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యా ఖ్యలు చేశారని, అలాగే హైదరాబాద్‌కు చెందిన ఓ ఉద్యోగిపై అసభ్యకర కామెంట్ చేయడంతో రాచకొండ కమిషనరేట్ పరిధిలో గల మీర్పేట్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఎస్ఐఆర్ నమోదైంది. ఈమేరకు అక్కడి పోలీసులు సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చారు. మావల మండల కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డులో నివాసం ఉంటున్న ఆయనను విచారణ నిమిత్తం తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ విషయమై ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, మావల ఎస్సై విష్ణువర్ధన్‌ను అడగగా విచారణ నిమిత్తం తీసుకెళ్తున్నట్లు తమకు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. ఆయనను అరెస్టు చేసి తీసుకెళ్లడంతో కుటుంబీకులతో పాటు సమగ్ర ఉద్యోగుల సంఘం నాయకులు ఆందోళన చెందారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.




# కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికల్లో విజయ దుంధుబి మోగించాలి

- అధికారం లేకుంటే బీఆర్ఎస్ తట్టుకోలేక పోతుంది
- టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశం
- పాల్గొన్న రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, అల్ ఇండియా జనరల్ సెక్రెటరీ విశ్వనాథన్, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుబి మోగించాలని టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యాహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి,ఎఐసిసి జనరల్ సెక్రెటరీ విశ్వనాథన్, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో పాటు డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గాల ఇంచార్జులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహం పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు.బీఆర్ఎస్ తీరును ఎండగట్టారు. అధికారం లేకుంటే బీఆర్ఎస్ నేతలు ఉండలేక పోతున్నారని, అధికారం కోల్పోయిన అక్కసు తో అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ అధ్యక్ష పదవి కుర్చీ కోసం కేటీఆర్, కవిత, హరీష్ రావు ముగ్గురు పోటీ పడుతున్నారని, అందులో హరీష్ రావు అమయకుడని,వేరే పార్టీ చూసుకోవాల్సిందే నని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ లోనే ఉంటున్న కేసీఆర్ కు ప్రతిపక్ష హెూదా ఎందుకని ప్రశ్నించారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు అని, లక్షల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం అని ఆరోపించారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్సకం ముగిసిందని, వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ ఉండదని జోష్యం చెప్పారు. అధికారం కోసం పగటి కలలు కంటున్నారని, తండ్రీ కొడుకులు తప్పా ఆ పార్టీలో ఎవ్వరు ఉండరని అన్నారు. అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉంటు మతం పేరిట రాజకీయం చేస్తుందన్నారు. కులం మతం పేరిట ఓట్లు అడగడం వల్ల ప్రజలు నష్టపోతారని తెలిపారు. తరచూ అంబేద్కర్‌ని అవమానించడం చూస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం బీజేపీ చేస్తోందని మండిపడ్డారు. అంతకు ముందు పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్ని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కృషి చేయాలన్నారు అన్నారు. అందుకు నఫ్రత్ ఛోడో... ఆదిలాబాద్ జోడోగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి పనిచేసి స్థానిక సంస్థల్లో గెలుపు కోసం చూడాలన్నారు. మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, డీసీసీ అధ్యక్షులు, నియోజవర్గాల ఇన్‌చార్జీలు మాట్లాడారు. సమావేశానికి ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని అసెంబ్లీ నియోజవర్గాల నుంచి భారీ స్థాయిలో నాయకులు పాల్గొన్నారు.









# బీఆర్ఎస్ పాలనలో అధోగతి పాలైన తెలంగాణ

- వారి హాయంలో రైతులకు రుణమాఫీ కాలేదు
- ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాలకు న్యాయం
- కార్యకర్తలే పార్టీకి బలం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

కేసీఆర్ పాలనలో తెలంగాణ అదోగతి పాలైందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆరోపించారు.రాష్ట్ర ప్రజలు సమస్యల సుడిగుండంలో చిక్కుకొని విలవిలలాడారాని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సోమవారం ఆదిలాబాద్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ముఖ్యఅథితులుగా ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి,పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్సి దండే విట్టల్, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి సెక్రటరీ పి.విశ్వనాథ్,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు,హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత 10ఏళ్ళు బిఆర్ఎస్ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. నూతన రేషన్ కార్డు ఇవ్వలేని కారణంగా అనేకమందికి రుణ మాఫీ కాలేదన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో మంచి పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ డీసీసీ,మండల శాఖ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు.













# జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి

- ప్రజల అవసరాల మేరకు సంక్షేమ పథకాల అమలు
- జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
- రిమ్స్‌లో మైత్రి కేంద్రం, సూపర్స్పెషాలిటీలో మహిళా క్యాంటీన్ ప్రారంభం
- రూ.30.17కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- ట్రాన్స్ జెండర్లపై వివక్ష చూపొద్దు

**ఆదిలాబాద్, జనవరి 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి ఎంపీ జి.నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి పలువురు అధికారులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు, రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆమె ప్రారంభించారు. దస్నాపూర్ ప్రాంతంలో 10.53 కోట్ల రూపాయలతో చేపట్టే బీటి రోడ్లు, సీసీ డ్రైన్‌ల నిర్మాణం చేయనుండగా, మావల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ నిర్మాణం కోసం ఐదు లక్షలు, ప్రతి మండలంలో ఒక మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అంచనా వ్యయం ఒక కోటి రూపాయలతో చేపట్టే పనులకు, ఆమె భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం దుబ్బగూడ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సైతం ఆమె ప్రారంభించి సకాలంలో వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అంతకుముందు డీఆర్డీఏ వారి సౌజన్యంతో రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు కావలసిన నాణ్యమైన రుచికరమైన భోజనాలను అందుబాటులో ఉంచాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని సిబ్బందికి సూచించారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి పనుల గురించి మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పేద ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీ నగేష్ మాట్లాడుతూ ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని, విద్యుత్, ఇరిగేషన్, రోడ్లు, భవనాలు ఇవి పూర్తి చేసేందుకు అదనంగా నిధులు కేటాయించి అవి పూర్తయ్యేలా చూడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క వీటి పై ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వెనుకబడిన జిల్లాగా పేరొందిన జిల్లాతో పాటు ఆదిలాబాద్ నియోజకవర్గంలో అనేక మంది పేద ప్రజలు ఉన్నారని, గడిచిన ప్రభుత్వంలో పేద ప్రజలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు. మంత్రిగా ఇక్కడి ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూనే, జిల్లా ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.





